కథ

నష్టి నిష్టం

వారణాసి నాగలక్ష్మి

నాకు కొత్తగా పెళ్ళయిందాది.

నా భార్య రెడ్డమ్మ కొంచెం ఎడంగా కూర్చుందాది నా పక్కన్నే. కొత్తగా పెళ్ళయినాది గాబట్టి డాలు మాటలు, కుశాలు పోవడం లాంటివి మామూలే! రెడ్డమ్మను నా ముఖం మీదికి తీసుకుని ముద్దు పెట్టుకొంటూ వుండాను. రెడ్డమ్మ సిగ్గుతో తామర పూవులా ముడుసుకోని పోతా వుండాది.

"నువ్వు సర్కారు వుద్యోగం సేత్తావుండావు గదా! నీకు నాజూకుతనమే తెలియదా?...మరి బండోడులా ఆ మోటు సరసం ఏంటి?" అంది ఏదో సినిమాలో సీదేవి సేసినట్టు.

ఇంకా మోటుగా దగ్గరకు తీసుకొని నా ఎదకేసి అదుముకొన్నాను.

"ఓసీ రెడ్డమ్మా! ఎంత అందంగా వుండావే?" అన్నాను నేను.

ఆ మాటలకు నా భార్య ఏం మాట్లాడకుండా నా సేతుల్ని, వళ్ళునంతా తడమతా వుండాది.

తెల్ల షర్టు ఏసుకున్నాను నేను. నా సేతి రెట్టల్ని తీస్తూ పైకి మడస్తా వుండాది రెడ్డమ్మ తన ముద్దు ముఖం నాకు సూపిస్తూ.

నా కుడిసెయ్యి, ఎడమ సెయ్యి మణి కట్టులను, ఏళ్ళను సూసి నోటి మీద ఏలేసుకొనింది రెడ్డమ్మ.

"ఏమయినాది రెడ్డమ్మా?" అన్నాను నేను.

"ఏంగాలా–ఏమిటిదంతా? నీ సేతులు మణి కట్లమీద నల్లగా మారిపోయినాది. యాల?" వుండబట్టలేక అడిగింది.

నేను సెప్పగూడదా, సెప్పాల్నా అనే లోపల్నే రెడ్డమ్మ ముఖంలో యిసాదం తొంగి చూసింది.

"అదంతా సెప్పాలంటే ఓ పెద్ద కత రెడ్డమ్మా! మనం యిప్పుడు సరదాల్లో వుండి బోవాల గానీ ఆ కతంతా నీకు సెబితే నీకీ రాత్రికి నిద్రబట్టదు"అన్నాను నేను.

"యామయినా గానీ సెప్పి తీరాల్సిందే! నీ అందమైన సేతులు యింత నల్లగా మారి కందెన లాగా వుండాయంటే దాని ఎనకాల ఏదో పెద్ద కత వుండింటాది" అనింది రెడ్డమ్మ.

"అవున్లే. పెళ్ళాం అడిగితే సెప్పక తప్పదు గదా! సరే కత చెబుతాను. యిను. ఇదంతా యిరవైఐదు సంవత్సరాల ముందు కత" అని జరిగిందంతా సెప్పడం మొదలు పెట్టినాను.

*** *** ***

అది మా వూర్లో ఒకే ఒక్క యిస్కూలు. ఎలిమెంటరీ యిస్కూలు. యిస్కూలులో ఒకటో గంట మోగతా వుండాది. రెండో గంట మోగేసరికి మైదానంలో లైనుగా క్లాసుల వారీ నిలబడి ప్యార్థన సెయ్యాల అందరమూ.

నేను అప్పుడు ఐదవ తరగతి సదువుతా వుండాను.

అది మా వూర్లో వుండే ఒకే యిస్కూలు గాబట్టి పిల్లోళ్ళు శానామంది చేరుతారు ఆ యిస్కూల్లో. అందులోనూ పెభుత్వం వారు మధ్యాహ్నం వూట గూడ పిల్లోళ్ళకి అన్నం బెడతారు. మిడ్డే మీల్ స్కీం అంటారంట దాన్ని. అమెరికా వోళ్ళు నూనె, పాలపొడి, గోదుమలు అన్నీ సప్లయి జేస్తారంట. అందుకే బడికి పిల్లోళ్ళు శానామంది వస్తారు. యిస్కూల్లో హెడ్డు మాస్టారు రాంగానే అందరు సార్లు ఆయనకు నమస్కారం చేసి ముందర లైనుగా నిలబడినారు. మా స్కూలు లీడరు నేనే గాబట్టి నేను ముందర నిలబడి 'సావదాన్–యిస్రామ్' అని రెండు మూడు సార్లు అన్నాను. ఆ తర్వాత ప్యార్థన మొదలుబెట్టినాను. ముందు గనపతి ప్యార్థన. 'ఓం...చుక్లాం...బలదరం...ఇస్నుం...శశి వర్నం. ..రుకోదరం....'

ఆ తరువాత సరస్వతీ వూజ. 'తల్లీ..నిన్ను దలంచి వుస్తకములు చేతిలో బూనితిన్...' ఆ తరువాత వందేమాతరం గీతం పాడతాము. 'వందే మాతరం..సుజలాం..సువలాం...' ఆ తరువాత తెలుగుతల్లి పాట. 'మా తెలుగు తల్లికి మల్లె వూదండ...మా కన్న తల్లికి మంగ లారతులు...' అన్ని ప్యార్థనలు చేసినాక నేను మళ్ళీ 'యిస్రామ్' అని గట్టిగా అరచినాను. అవుడు మా హెడ్డు మాస్టారు సెలమయ్య గారు ఆయనకి తోచిన నీతి వాక్కాలు సెప్పినారు. ఆయనకు బగమంతుడి మీద శానా ప్యానం. అందుకే దేవుని ప్యార్థనలన్నీ పాడమంటారు. మొత్తం మీద నలభై నిముషాల ప్యార్థనకే సరిబోతుంది.

హెడ్డు మాస్టారు గారు ఏమో సెప్పినారు. మళ్ళీ నేను 'సావాధాన్' అన్నాను. ఇవుడు అందరమూ కలసి 'జనగనమన' అని పాడినాము. అదయిపోయినాక ఎవ్వరెవ్వరి క్లాసులకు ఆల్లు ఎల్లడానికి 'స్కూల్ డిస్పర్స్'అన్నాను నేను.

అందరూ ఎవరెవరి తరగతిగదుల్లోకి ఆళ్ళు ఎళ్ళిపోయినారు.

*** *** ***

"రేయ్! ఎంకట్రమనా!"

సెలమయ్య గారు కేక ఏసినారు.

"సార్" రెండు సేతులు కట్టుకుని యినయంగా నిలబడినాను.

"నువ్వూ– ఆ పీవను గాడూ వెల్లి యిస్కూలికి లేటుగా వచ్చినోల్ల యిసయం జూడండి" అనేసి సెలమయ్య గారు బెత్తం తీసుకొని ఆయన గదిలోకి ఎల్లిపోయినారు.

నేను, మా పీవను సిద్దప్పను ఎంట బెట్టుకొని గేటు కాడికి ఎల్లినాము. రెండో గంట కొట్టగానే సిద్దప్ప గేటుకి గొల్లెం బెడతాడు. లోపలికి ఎవరూ రావడానికి ఈల్లేదు అవుడు. ఆరోజూ పదిమంది పిల్లోళ్ళు యిస్కూలుకి లేటుగా వచ్చినారు. నాకు నగువు ఆగడం లేదు. దాంట్లో మా ఐదవ తరగతోళ్ళు నలుగురుండారు.

"ఒరేయ్ నాగరాజు..నువ్వు గూడ లేటుగా వచ్చినావా?"అని అడిగాను నేను. వాడేం మాట్లాడలేదు. ఎందుకంటే ఆళ్ళకు తెలుసు – లేటుగా వచ్చే వాళ్ళకు మా యిస్కూల్లో ఏం సిచ్చ పడుతుందోనని.

"అందరూ లైనుగా నిలుసుకొని లోపలికి పదండి" సిద్దప్ప గట్టిగా కసురుకున్నాడు.

సిద్దప్ప అందరినీ 'కూ'లో నిలబెట్టి ఓ గది లోనికి తీసుకొని పోయినాడు.

మా యిస్కూల్లో ఎవ్వరైనా లేటుగా వస్తే

మాత్రం సిచ్చ మటుకు శానా గొప్పగా వుంటుంది. ఇది మా హెడ్డ మాస్టరు ఆర్డరు యిచ్చింది.

"రేయ్– ఎంకట్రమణా...తుండు తీసుకు నిరా" అన్నారు సిద్దప్ప.

"ఈ సిద్దప్ప గాడు యిస్కూలు అయ్యవారి మాదిరి పోజులు కొడతాడు. అ,ఆ లు రాసే దానికి రాదు గానీ..." అనుకొన్నాను నేను మనసులో.

లేటుగా వచ్చిన వాళ్ళకి మా యిస్కూల్లో పెద్ద చింతమాను తుండు కాల్లకు, సేతులకు తగిలిస్తారు. దానికి యినప గొలుసులుం టాయి. ఆ తుండు మోయలేక పిల్లోళ్ళు ఏడస్తానే వుంటారు. చిన్న పిల్లల కయితే గోడ కుర్చీ వేస్తారు. ఇంకొందరికి తొడబెల్లం, మొట్టికాయలు పెడతారు. కొందరిని ఎండలో ఒంటి కాలి మీద నిలబడమంటారు. ఇస్కూలు మామూలుగా ఎగొట్టే వాళ్ళకి, సదువకుండా

అల్లరి జేసే వాళ్ళకి సిచ్చ మరీ అన్నాయంగా వుంటాది. ఆళ్ళ కాళ్ళకు తాళ్ళు కట్టి, తల క్రిందకు బెట్టి పైనుంచి దూలానికి ఏల్లాడ దీస్తారు. అందరికీ సిచ్చలు వేసినాక మా తరగతి గది లోనికి దూరినాను. అప్పటికే తెలుగు అయ్యవారు పాటం మొదలుబెడతా వుండారు.

* * *

"రెండొకట్ల రెండు, రెండు రెండ్ల నాలుగు, రెండు మూళ్ళ ఆరు" ఎక్కాలు నేను సెబతా వుంటే అందరూ వంత పలకతా వుండారు. అదేదో పాట పాడిట్టు నేను సెప్పకొంటూ పోతా వుండాను. ఒక్కొక్కరూ ఒక్కో ఎక్కం గట్టం కొట్టి పలకాల. రాని వాళ్ళకు బెత్తంతో దెబ్బలు పడతాయి.

మా ఎక్కాలయ్యవారు మాకీ పని అప్పగించి, పక్క తరగతిలోని అయ్యవారమ్మతో మాట్లా డతా వుండాడు. ఆళ్ళిద్దరూ ఎప్పుడూ అంతే! పాటాలే సెప్పరు. గుసగుసలు మాట్లాడుకొంటా వుంటారు. అది మా యిస్కూల్లో పిల్లలకి నచ్చదు. ఏం మాట్లాడుకొంటా వుంటారో గానీ, ఎప్పుడూ సెవుల్లో సెప్పు పెట్టి మాట్లాడు కొని నవ్వుకుంటా వుంటారు. అందుకే మా యిస్కూల్లో లెక్కలు సరిగ్గా ఎవ్వరికీ రావు.

సాయంత్రం నాలుగు గంటలయింది. అందరూ మా యిస్కూల్ పక్కనున్న మైదా నంలోకి ఎల్లి ఆడుకోవల్ల. అవుడు మేము కబడి, కుంటాట, కోతి కొమ్మ, దొంగాట ఆట లన్నీ ఆడుకొంటాము. ఇంక ఐదు గంటలకు యిస్కూలు వదలతా వుండారనంగా, సెల మయ్య గారు మా ఐదవ తరగతిలో పదిమంది పిల్లకాయల్ని పిలిసినారు.

సెలమయ్య గారి ఎనకాల నలుగురైదుగురు టీచర్లు గూడ వుండారు.

"పిలిస్తిరా సార్" అన్నాను నేను.

"అవున్రా ఎంకట్రమణా! ఈ రోజు సాయంత్రం మీరంతా కలిసి కొన్ని సామాన్లు మా ఇంట్లో దింపాల" అన్నాడు సెలమయ్య గారు.

"సరే సార్!" అన్నాము మేము. మా పిల్లో ళ్ళకి అయ్యవారిళ్ళల్లో ఏదయినా పని సెబితే శానా సంతోషంగా సేస్తాము. యాలంటే మా గురుబక్తి అలాంటిది. మాకు బొటన ఏలు కత్తిరించి యిచ్చేసిన ఏకలవ్యుడి గురుబక్తి కత రోజూ సెబుతానే వుంటారు మా అయ్యవార్లు. అందుకే మాలో కొందరు యిస్కూలు ఎగ్గొట్టి అయ్యవారింట్లో పన్లకు వెళ్ళతా వుంటాము.

అయ్యవారమ్మ యింట్లో అయితే వట్లు తోమేది, కూరగాయలు తెచ్చిచ్చేది, ఇల్లు కడిగేది, సామాన్లు సర్దేది, రెండవ తరగతి అయ్యవారింట్లో ఆవుకు గడ్డి కోసుకొని వచ్చేది, మూడవ వతరగతి అయ్యవారింట్లో అయితే ముసలోళ్ళకు కాళ్ళు పిసికేది, పడకలు సర్దేది, వాళ్ళ పిల్లోళ్ళను ఎత్తుకొని వూపేది, మందులు కొనుక్కొని వచ్చేది, నాల్గవ తరగతి అయ్యవారింట్లో పైకిలు తుడచేది, గొడ్డూ గోదాను కడగటలాంటి పన్లు రోజూ పెయ్యాల్సిందే. ఇగ పోతే, పెలమయ్య గారింట్లో పెద్దవే అక్కర్లేదు. కనీసం పది మంది పిల్లోళ్ళు సమస్తమూ అళ్ళింటి పన్లు జెయ్యాల్సిందే! యిస్కూలు ఎగ్గొట్టినా, పాఠాలు యివకపోయినా, పరీచ్చలు సరిగ్గా రాయక పోయినా, అయ్యవారింట్లో పనిజేస్తే చాలు. ఆ తరగతిలో ఫస్టుక్లాసులో పాసయినట్లే!

పెలమయ్య గారు సెప్పినట్టే మా ఏడవ తరగతిలో పది మంది పిల్లోల్లు కలిసి సిద్దప్ప ఎనకంబడే మా యిస్కూలుకు వెల్లినాము. మాకు మధ్యాన్నం బోజనం కోసరంగా మంచి సోయాబీను మానె, పాలపొడి, గోదుమలు పెబుత్వం వారిస్తారని సెప్పినాను గదా! అవన్నీ ఒక గదిలో పెట్టి బీగం వేస్తారు. ఆ గది బీగం తెరచి సిద్దప్ప పనులను వురమాయించినాడు.

"ఈ మానె డబ్బాలు, పాలపొడి, గోదుమ డబ్బాలు తలావొకటి తీసుకొని పెద్దయ్య గారింట్లో దింపండి" సిద్దప్ప పనిని వురమాయించినాడు.

"యివన్నీ మా పిల్లోల్లకి గదా – యాల సార్ వాళ్ళింటికి తీసుకొని పోవాల?" అని నేను దయిర్నం జేసి అడిగినాను.

"లం..కొడకా..సెప్పిన పని జెయ్యి. లేదంటే సార్‌తో జెప్పి సెవ్వ దెబ్బలు వేయిస్తాను" అన్నాడు సిద్దప్ప.

మా పిల్లోల్లకి బయం వేసింది. మాట్లాడకుండా తలాకు రెండు డబ్బాలు నెత్తిన పెట్టుకొని పెలమయ్య గారింట్లో దించినాము.

* * *

పెలమయ్య గారింట్లో దించినాక, తిరిగొచ్చేసి మళ్ళీ మా యిస్కూలు దగ్గర జేరినాము మా స్నేహితులందరమూనూ. మాకు యిసయం బొత్తిగా అర్థమే గావడం లేదు.

"ఎందుకు అన్ని డబ్బాలు హెడ్డుమాస్టారింటికి తీసుకొని పోయినారు?" నేను అందర్నీ జేరదీసి అడిగినాను.

అందరూ ఎందుకు అని అడిగేవాళ్లే!

"అప్పుడు నేనే అన్నా–

"మూడండీ. మనకు పంచిపెట్టవలసిన ఈ మానె, గోదుమలు, పాలపొడి అళ్ళే పంచుకుని తినేస్తా వుండారు. మన పిల్లోల్ల నోట్లో దుమ్ము పోస్తా వుండారు".

"అవును. అది నిజం. మరి దీన్ని ఎట్లాగో ఒకట్లాగు మనం జరక్కుండా మాడాల్నే" అన్నాడు రాంబాబు.

అందరం ఒక ఉపాయం ఆలోసించి, ఆరోజు రాత్రి అన్నం తినేసి వచ్చి పెలమయ్య సార్ వాళ్ళింటి కాడ కాపలా వెయ్యాలనుకున్నాము.

* * *

రాత్రి పది గంటలయింది.

మా పిల్లోల్లంతా గుమిగూడినారు పెలమయ్య గారింటి ఎనకాల– ఏం జరుగుతా వుండాదో నని. పెరటి దోవవెల్లి నక్కినక్కి జూస్తా వుండాము అందరమూనూ.

ఆ లాంతర్ల వెలుగులో ముఖాలు మసక మసకగా కనిపిస్తా వుండాయి. అప్పటికి మా వూర్లో కరెంటు రాలేదింకా.

అందరూ అయ్యవార్లు గుమికూడి, గుండ్రంగా కూర్చుని మేము తెచ్చిన డబ్బాలనంతా పంచుకొంటూ వుండారు.

మాకర్థమయి పోనాది. వాళ్ళు జేసే దొంగ పని మా కర్థమయి మా అయ్యగార్లంటే రోత బుడతా వుండాది. ఇంతవరకూ మా సార్‌లంటే వుండే గౌరవం యింక మాకు లేదు. అందరం బయటకు "ఛీఛీ" అంటూ వచ్చేసినాము.

* * *

మరసటి రోజు ప్యార్థన జరుగుతా వుండాది.

ఎప్పటిలాగే పెలమయ్య గారు నీతి వాక్యాలు బోదిస్తా వుండారు.

తప్పుకున్న సోనాలీ బింద్రే

అశోక్ మెహతా తీస్తున్న మోక్ష అనే సినిమాలో నటించడానికి ఒప్పుకుని ఓ రోజు షూటింగ్ కూడా చేశాక, ఆ సినిమా నుంచి తప్పుకుంది సోనాలీ బింద్రే. దీనికి ముఖ్య కారణం సూరజ్ తీస్తున్న హమ్ సాథ్‌నాథ్ హైలోమా, కైలాష్ సురేంద్రనాథ్ తీస్తున్న లవ్‌యూ హమేషాలోమా నటిస్తుండడం వలన మనీషా కొయిరాలా అర్జున్ రామ్‌పాల్‌ల డేట్లకి తన డేట్లు కలవక పోవడమేనని చెబుతోంది.

"నిజాయితీగా బతక వలెను. దొంగతనం సెయ్యరాదు. మోసం జెయ్యరాదు" అని సెప్పతా వుండాడు.

నాకు కోపం పొంగతా వుండాది.

"మరి మీరు నిన్న జేసిన పని ఏమిటి సార్" అన్నాను నేను వుక్రోషం బట్టలేక. నేనలా అనడం ఏంటి, నాతో పాటే నిన్న వచ్చిన పిల్లోల్లంతా బిరబిరమని నా ఎనకాలే జేరినారు.

"రేయ్ ఎంకట్రమణా! యాందిరా నీ పొగ రుబోతు మాటలు?" సెలమయ్య గారు వూగి పోతా వుండాడు వూనకం వచ్చినోడి మాదిరిగ. నిన్న జరిగిన యిసయమంతా వూస గుచ్చినట్టు గట్టిగా చెప్పినాను. నేనెక్కడా బయపడడం లేదు.

'ఓ..అదా...అదా..నీకెందుకరా ఎంకట్రమణా" అని నీరుగార్చి నాడు సెలమయ్య సారు.

తర్వాత స్టేజీ మీదకు ఎల్లి, పిల్లలకందరికీ ఈ యిసయమంతా సెప్పినా. ఆ తర్వాత మూసుకో తమాసా! పిల్లలందరూ దొరికినది దొరికినట్లే రాయో, సెప్పో, పలకో, వుస్తకమో మా అయ్య వార్ల మీద యిసిరేసినారు. ఆ రోజు ఓ పెద్ద బారత యుద్దం జరిగింది. అవమానంతో మా అయ్యవార్లందరూ తలలు వంచేసినారు బారతంలో కౌరవుల్లాగా.

ఆ తర్వాత!

సెలమయ్య గారు ఆయన గదిలోకి నన్ను పిలిపించినారు. ఆయన కోపం మాస్తావుంటే నాకు బలే బయం ఏసింది. ఆయన సేతిలో సితకబర్ర పెద్దది ఒకటి వుండాది. సిద్ద ప్పతో పాటు మిగతా అయ్యవార్లంతా నిలబడే వుండారు. నేను లోపలికి రాగానే, నా సేతి మీద, మణి గట్ల మీద, కాళ్ళ మీద ఓ అర్ధ గంట కొట్టినాడు.

ఆ దెబ్బలకు నా ఏల్లల్లో ఎముకలన్నీ యిరిగి పోయినాయి. నల్లగా మారిపోయి చర్మం సిట్లి పోయి రకతం వచ్చేస్తా వుండాది. అయినా సెలమయ్య సార్ నన్ను కొడతానే వుండారు. నేను ఏమీ మాట్లాడకుండా దేవుని పేరు తల చుకుంటూ ఆ బాదల్ని అన్నీ ఓర్చుకున్నాను. ఆ దెబ్బలకి తట్టుకోలేక నాకు తెలివి తప్పి పోతా వుండాది.

"ఈ గాడిద లండీ కొడుకుని కాళ్ళు కట్టి పడేసి తలకాయ కింద పట్టి దూలానికి కట్టే సెయ్యి సిద్దపా" అని మటుకు నాకు వినబడింది.

ఆ తరువాత ఏమయిందో నాకు తెలీదు.

"ఇదీ కతా రెడ్డెమ్మా" అన్నాను నేను.

రెడ్డెమ్మ సిన్నపిల్లలా బోరున నన్ను కౌగలిం చుకొని ఏడ్చేసింది.

"ఎన్ని దెబ్బలు తిన్నావయ్యా ఆ సిన్న వయ సులో. నిజం నిలబడి దయిర్యంగా సెప్పినం దుకు ఎంత అనుబవించినావు! నువు నిజంగా దేముడివే!" అని నా కాళ్ళు పట్టుకొని ఏడుస్తే వుండాది.

"ఛీ ఛీ! తప్పగాదా!" అని ఆమెను పేమగా నా కాడికి తీసుకున్నాను. రెడ్డమ్మ నా కౌగిట్లో గువ్వలా కరిగిపోతా వుండాది.

రాజకీయాల్లోకి గోవిందా!

ఈ మధ్య చాలా మంది పత్రికల వాళ్ళు గోవిందా రాజకీయాల్లోకి ప్రవేశించ బోతున్నాడన్న వార్తలు ఎడాపెడా రాసి పారేసారు. అయితే నిజానికి తనకు కెమెరా ముందు నటించడం తప్ప రాజకీయాల గురించి పెద్దగా తెలియవనీ అయినా తాను చెప్పకుండానే పత్రికల వాళ్ళు వాళ్ళ కిష్టమై నట్టుగా వ్రాసి పారేస్తున్నారనీ కొద్దిగా విసుగును కూడా ప్రదర్శిస్తున్నాడు.

* * *

చర్చిల్ చమత్కారం!

ఆనాటి బ్రిటీష్ ప్రధాని చర్చిల్ ఒకరోజు విలేఖరులతో ఒక సమావేశం ఏర్పాటు చేశారు. ఆ సందర్భంగా ఒక విలేఖరి చర్చిల్‌తో, "21వ శతాబ్దానికల్లా స్త్రీలే ప్రపంచాన్ని పాలిస్తా రని కాలజ్ఞానులు చెబుతున్నారు. దీనికి మీరేం అంటారు?" అన్నాడు.

చర్చిల్ తన సహజ రీతిలో నవ్వేస్తూ, "మనలో మాట. ఇప్పుడు మాత్రం మనందరినీ పరి పాలిస్తూ, పెత్తనం చేస్తున్నది వాళ్లు కాదా ఏమిటి?" అన్నాడు. అంతే సమావేశ స్థలం మొత్తం నవ్వులతో నిండిపోయింది.

బహుభార్యత్వం

ప్రసిద్ధ రచయిత మార్క్‌ట్వెయిన్‌కూ, ఆయన స్నేహితునికీ ఒకరోజు 'బహుభా ర్యాత్వం' అనే అంశంపై వివాదం మొదలైంది. మార్క్‌ట్వెయిన్ బహుభార్యత్వాన్ని వ్యతిరేకిస్తూ మాట్లాడుతుండగా, ఆయన స్నేహితుడు బహుభార్యత్వాన్ని ఎంతో ఆవేశంగా సమర్థిస్తు న్నాడు.

'బహుభార్యత్వం శాస్త్ర వ్యతిరేకమని బైబి ల్‌లో ఏదైనా ఆధారం చూపించ గలిగితే మీ వాదనను అంగీకరిస్తాను' అంటూ ఛాలెంజ్ చేసిన మిత్రునికి మార్క్‌ట్వెయిన్ బైబిల్ లోని 'నో మెన్ కెన్ సర్వ్ టు మాస్టర్స్ (ఏ వ్యక్తీ ఇద్దరు యజమానులను సేవింలేడు) అన్న వాక్యాన్ని చూపించాడు. అంతే! అంతటి ఉద్రేకమూ దిగిపోయి మార్క్‌ట్వెయిన్ చమ త్కార శీలతకు 'హేట్సాఫ్' చెప్పాడా మిత్రుడు మనఃస్ఫూర్తిగా నవ్వుతూ.

స్త్రీ గురించిన అపూర్వ శ్లోకం :

"ఉరస్థదారో భగవాన్ రమేశః
పార్శ్వస్థదారో భగవాన్ ఉమేశః
ముఖస్థదారో భగవాన్ విధాతా
శిరస్థదారోస్తి మనుష్యలోకే"

– భార్యను గౌరవించడంలో ఒక్కక్కరిది ఒక్కొక్క పద్ధతి. విష్ణువు హృదయంలోను, శివుడు సగం శరీరంలోనూ, బ్రహ్మ ముఖం లోనూ తమ భార్యలను ధరించారు. భూలో కంలో అయితే కొందరు శిరస్థ దారులే! అంటే భార్యను నెత్తిన ఎక్కించుకున్న వారే. ఈ విషయంలో మనుషులు దేవతలనుకూడా మించిపోయారని కవి చమత్కారం.

–వసుంధరా దేవి, ఫాణ్యం